గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.రాజా ఇలాంగో

క్రిమినల్ అప్పీలు నెంబరు. 824/2015

-

తీర్పు:

1. స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టు సంఖ్య.III, కూకట్ పల్లి, మియాపూర్ వారు సి.సి.సంఖ్య.10/2015 కేసులో తేది.26-06-2015 నాడు జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ ఫిర్యాది ఈ అప్పీలును దాఖలు చేసెను.

2. చెల్లింపుల బదలాయింపు ఉపకరణ చట్టము (నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్)లోని విభాగములు 138 మరియు 142 క్రింద శిక్షర్హమైన నేరములకు గాను, ప్రతివాదులకు వ్యతిరేకముగా పైన చెప్పబడిన సి.సి.లో అప్పీలుదారుడు ఫిర్యాదును దాఖలు చెసెనుమేజిస్ట్రేట్ గారు నాన్ బెయిలబుల్ వారంట్స్ ను, ముద్దాయిలకు వ్యతిరేకముగా,జారీ చేసి, ముద్దాయిలకు వ్యతిరేకముగా, జారీ చేసినట్టి,వారంట్లను అమలు చేయుటకు ఒక అడ్వొకేట్ – కమిషనరును కూడా నియమించెను.నాన్ బెయిలబుల్ వారెంట్స్ అమలు ఇంకనూ, జరగలేదు.ఈ క్రమములో, తేది.26-06-2015 నాడు స్పెషల్ మేజిస్ట్రేట్ గారు ఫిర్యాదును కొట్టివేసిరి.దాని మూలముగా వ్యధ చెంది, ఈ అప్పీలును దాఖలు చేసిరి.

3. కేసును వినిన తర్వాత రికార్డులో పొందుపర్చిన మెటీరీయల్ పరిశీలించబడినది.

4. అప్పీలులోని ఉత్తర్వులు ఈ క్రింది విధముగానున్నవి:

"ఈ కేసులో ఏడు సంవత్సరముల కంటే ఎక్కువ కాలము

గడిచిపోయిననూ, అనేకమైన అవకాశములను,నోటీసులను ఫిర్యాదికి ఇచ్చిననూ, ముద్దాయిలకు వ్యతిరేకముగా నాన్ బెయి లబుల్ వారెంట్స్ అమలు పర్చుటకు అవసరమైన డిపాజిట్ చేయుటకు ఫిర్యాది ఏలాంటి చర్య తీసుకోలేదు.అందువలన, కక్షిదారులిరువురి పరోక్షములో, ఈ కేసును న్యాయ విచారణ చేయుటలో,గానీ, కేసులో పురోగతి లేకుండా పరిష్కరించకుండా ఉంచుటలో గానీ ఎలాంటి ఉపయోగము లేదని కోర్టువారి అభిప్రాయము."

పునర్విమర్శగా, ఉత్తర్వులో, నాన్ బెయిలబుల్ వారెంట్లను ముద్దాయిలకు వ్యతిరేకముగా అమలు పర్చుటకు తేది.10-04-2015 నాడు ఒకఅడ్వకేట్ కమిషనర్ కూడా నియమించిరని పరిశీలించబడెను. తేది. 20-04-2015 నుండి ఫిర్యాది మరియు ఫిర్యాది తరపు న్యాయవాది కేసు గూర్చి హాజరగుట లేదు. మరియు వారంటునూ అమలు పర్చుటకు అవసరమైన ప్రాసెస్ ఫీజును కూడా కట్టుట లేదు.

5. ప్రతివాదులకు వ్యతిరేకముగా జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారంట్లు ఇంకనూ అమలు జరగలేదని, అడ్వకేట్- కమిషనర్ ఫీజును అప్పీలుదారుడు-ఫిర్యాది క్రింది కోర్టులో చెల్లించెనని, మరియు ట్రయల్ కోర్టులో ఫిర్యాది హాజరు కాకపోవుట, అతడు కావాలని చేసినది కాదని అప్పీలుదారుని తరపు న్యాయవాది మనవి చెసెను.

6. కేసులోని వాస్తవ సంగతులను, పరిస్థితులను అప్పీలుదారుని తరపు న్యాయవాది యొక్క సమర్పణలను పరిగణించి, ఈ కోర్టువారు పైన చెప్పిన సి.సి. కేసును యధాస్థితిలో ఉంచుటకు మొగ్గుచూపిరి.

7. ఆ ప్రకారము, స్పెషల్ మేజిస్ట్రేట్, కోర్ట్ నెం.3, కుకట్ పల్లి, మియాపూర్ తేది.26-06-2015

నాడు సి.సి.సంఖ్య. 10/2015లో జారీ చేసిన ఉత్తర్వును కొట్టివేస్తూ, క్రిమినల్ అప్పీలును ఆమోదించిరి. ఫలితముగా, పైన చెప్పబడిన సి.సి.యధాతధముగా నుండును. మరియు మేజిస్ట్రేట్ చట్టరీత్యా ఈ విషయములో కొనసాగుటకు ఆదేశము ఇవ్వబడెను.

ఈ అప్పీల్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉంటే అవి పరిష్కరించబడతాయి.

తేది.02-08-2016.
ఎన్. ఎన్

---------------
న్యాయమూర్తి రాజా ఇలాంగో